మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, నాయకులు

తీజ్ ఉత్సవాలకు ఆహ్వానం

కడ్తాల్, ఆగస్టు 27: మండల పరిధిలోని గాన్గుమార్లతండా గ్రామ పంచాయతీలో గురువారం తీజ్ ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ మేరకు మంగళవారం మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ ఆధ్వర్యంలో తండా నాయకులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లను వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. వారి వెంట పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ ఉప సర్పంచ్ పాండూనాయక్, నాయకులు శ్రీనూనాయక్, భీమన్‌నాయక్, కిషన్, సక్రు, పాండు, రూప్‌సింగ్ పాల్గొన్నారు.

సిద్దాపూర్‌కు భూమిని కేటాయిస్తాం

ఆర్డీవో వెంకటమాధవరావు

రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటమాధవరావు

కొత్తూరు, ఆగస్టు 27: మండల పరిధిలోని సిద్దాపూర్ అవసరాలకు ప్రభుత్వ భూమిలో 20 ఎకరాలు కేటాయిస్తామని షాద్‌నగర్ ఆర్డీవో వెంకటమాధవరావు తెలిపారు. తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ)కు అప్పగించిన 314 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని టీజీఐఐసీ జేసీ భరత్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్‌రెడ్డితో కలిసి ఆర్డీవో వెంకటమాధవరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలతో సిద్దాపూర్ అవసరాల కోసం 20 ఎకరాల స్థలాన్ని వెనకకు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాని చెప్పారు. భూ సేకరణలో పరిహారం అందలేదని 25 మంది రైతులు ఫిర్యాదు చేశారని చెప్పారు. భూమి లేకండా అక్రమంగా పరిహారం పొందిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. 20 ఎకరాల కేటాయింపు కోసం రీ సర్వే చేస్తామని వివరించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ చొరవపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రజారోగ్యాన్ని కాపాడండి

నిరసన వ్యక్తం చేస్తున్న సంఘం నేతలు

షాద్‌నగర్‌రూరల్: ప్రజారోగ్యంపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ శ్రీనూనాయక్ అన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద నాయకులతో కలిసి వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కాపాడటంలో విఫలమైందని ఆరోపించారు. సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలను ప్రభుత్వం తీసుకోకపోవడంతో డెంగ్యూ, మలేరియా లాంటి రోగాలు వ్యాపిస్తున్నాయన్నారు. వాటి నివారణకు సర్కార్ తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటల వైద్యం అందిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలకు సైతం నాణ్యమైన వైద్యం అందేలా చూడాలన్నారు. అదేవిధంగా డెంగ్యూ వ్యాధి వల్ల మృతి చెందిన కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జగన్, అశోక్, శ్యామ్, ఇంద్రమ్మ, పాషా పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

కడ్తాల్, ఆగస్టు 27: వానకాలంలో వ్యాధులు రాకుండా ఉండేందుకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ అన్నారు. మంగళవారం తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో 216 మందికి వైద్య పరీక్షలు నిర్వహించిన మందులు అందించినట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు మల్లయ్య, నాయకులు భగవాన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రాంరెడ్డి, మల్లేశ్, జంగయ్య, అశోక్‌గౌడ్, కిరణ్, అఖిల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

రవాణా.. ప్రమాదకరంగా..

ప్రధాన రహదారులపై పలు వాహనాలు భారీ లోడ్‌లతో వెళ్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. పరిమితికి మించిన వస్తువులు తరలిస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం– నాగోల్ ప్రధాన రహదారిపై భారీ పరుపుల లోడుతో వెళ్తూ ఇలా కనిపించింది. ఏ మాత్రం పరుపులు కిందపడినా వెనకొచ్చే వాహనదారులు ప్రమాదాలకు గురవుతారు. కొందరు ఇది ప్రమాదమని తెలిసినా అధిక లోడ్‌ను తరలిస్తున్నారు. - పెద్దలంబర్‌పేట, ఆగస్టు 27

పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

చేవెళ్ల ఆర్డీవో సాయిరాం, చేవెళ్ల ఏసీపీ కిషన్

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ సాయిరాం, ఏసీపీ కిషన్

చేవెళ్లటౌన్, ఆగస్టు 27: వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చేవెళ్ల ఆర్డీవో సాయిరాం, చేవెళ్ల ఏసీపీ కిషన్ సూచించారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భక్తులు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వినాయక మండపాల ఏర్పాటుకు సంబంధించి పోలీసులకు సమాచారం ఇచ్చి, అనుమతులను తీసుకోవాలన్నారు. పోలీసులకు వినాయక కమిటీ సభ్యులు సహకరించి శాంతి భద్రతలు కాపాడాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదని, వాటిని ఏర్పాటు చేస్తే వారిపైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల తహసీల్దార్ కిష్టయ్య, ఎంపీడీవో హిమబిందు, ఎస్సైలు శ్రీకాంత్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్, ఆర్ఐ రాజేశ్, విద్యుత్ అధికారులు, ఫైర్‌స్టేషన్, పోలీస్ సిబ్బంది, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

కడ్తాల్ : ప్రజలు పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ శివప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్‌కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ప్రభుదాస్ పాల్గొన్నారు.

కడ్తాల్: శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సీఐ శివప్రసాద్

 శవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పోలీసులు శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీసు శాఖ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకోవాలని సూచించారు. సమావేశంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు వెంకటేశ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, నాయకులు సాయిలు, చంద్రమౌళి, సర్వేశ్వర్, నర్సింహాగౌడ్, ఇర్షాద్, మహేశ్, ఇమ్రాన్‌బాబా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

అర్హులందరికీ రుణమాఫీ చేస్తాం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు, ఆగస్టు 27: అర్హులందరికీ రుణమాఫీ చేస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలోని తిమ్మాపూర్ రైతు వేదికలో మంగళవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రైతులతో ముఖాముఖి నిర్వహించి రుణమాఫీపై సందేహాలను నివృత్తి చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఉందన్నారు. రుణమాఫీ కోసం అధికార యంత్రాంగానికి స్పష్టమైన అదేశాలు ఇచ్చామని చెప్పారు. మిగిలిపోయిన రైతులకు మాఫీ చేసేందుకు అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్నారని చెప్పారు. సమావేశంలో ఏడీఏ రాజారత్నం, మండల వ్యవసాయ అధికారి గోపాల్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, నాయకులు సుదర్శన్‌గౌడ్, జనార్దన్‌రెడ్డి, సాయిలు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల హామీలను అమలు చేయాలి

మొయినాబాద్, ఆగస్టు 27 : ప్రభుత్వం ఎన్నికల ముందు ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. మండల పరిధిలోని అజీజ్‌నగర్ ఆటో స్టాండ్ ఆటో కార్మికులు మంగళవారం సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆటో కార్మికులను కూడా ఆర్థికంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారని, ఇందుకు కట్టుబడి ఉండాలని కోరారు. సీఐటీయూలో చేరిన ఆటో కార్మికులు చెన్నయ్య, రాజు, విక్రమ్, రవి, రాజేందర్, మహేందర్, చిన్న, రవీందర్, సాయి, ఉస్మాన్, కృష్ణ,మోబిన్, ఇస్మాయిల్, హైమద్, నర్సింహ, సూరి, జగ్గు, వినోద్, పెంటయ్య, శ్రీరాములు, మోహిన్, హుస్సేన్, వెంకటేస్, డి రవి, కె అనీల్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్‌కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ప్రభుదాస్ పాల్గొన్నారు.

అజీజ్‌నగర్ సీఐటీయూలో చేరుతున్న ఆటో సంఘం కార్మికులు

జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి

సీఐ శివప్రసాద్

కడ్తాల్, ఆగస్టు 27: విద్యార్థులు క్రీడా పోటీల్లో జాతీయ స్థాయిలో రాణించాలని సీఐ శివప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కడ్తాల్ జోనల్ స్థాయి ఫ్రీడమ్ కప్ క్రికెట్ పోటీలు, ఉపాధ్యాయులతో కలిసి సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఈ టోర్నీలు ఉపయోగపడతాయన్నారు. జోనల్ సెక్రటరీ భీముడు మాట్లాడుతూ పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 16 జట్లు 200 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఫైనల్‌లో గెలుపొందిన జట్టును జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి జంగయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్‌నాంపల్లి, పీఈటీల సంఘం ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబేర్, పీడీలు జ్యోతి, పాండు, ప్రసాద్, రామకృష్ణ, రామచందర్, మంజుల విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలి

టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయసంఘం సభ్యత్వ నమోదు

ఇబ్రహీంపట్నంరూరల్, ఆగష్టు 27 : పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించటంతో పాటు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు వెంటనే వేతనాలు విడుదల చేయాలని టీఎస్‌యుటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు రామకృష్ణ అన్నారు. మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల పరిధిలోని చర్లపటేల్‌గూడ, ఇబ్రహీంపట్నం ఉర్దూమీడియం, ఎలిమినేడు, ఇబ్రహీంపట్నం, బాలికల పాఠశాల, తులేకలాన్, కప్పాడు జిల్లా పరిషత్‌తో పాటు మండల పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న పలువురు ఉపాధ్యాయులకు సభ్యత్వాన్ని అందించారు. ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు కిరణ్‌కుమార్, వెంకటేశ్, నర్సింహ, జహీర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

రోడ్లపై గుంతల పూడ్చివేత

చేవెళ్ల రూరల్, ఆగస్టు 27 : శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు గణేష్‌నగర్‌లో కురుస్తున్న వర్షానికి రోడ్డు గుంతలుగా ఏర్పడడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతుండగా, వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్‌కుమార్ స్పందించి సోమవారం రోడ్డుకిరువైపులా సొంత ఖర్చులతో మట్టి పోయించి గుంతలను పూడ్చి వేయించారు. ట్రాక్టర్లతో మొరం మట్టిని తెప్పించి పోయించి డోజర్ల సాయంతో చదును చేయించారు. దీంతో కాలనీ ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

వైభవంగా రేణుకఎల్లమ్మతల్లి బోనాలు

కడ్తాల్, ఆగస్టు 27: మండల కేంద్రంతోపాటు అన్మాస్‌పల్లి గ్రామంలో మంగళవారం రేణుకఎల్లమ్మతల్లి బోనాలు వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధానవీధుల గుండా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శివసత్తులు, పోతరాజుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు మల్లేశ్, ప్రశాంత్, మల్లయ్య, రమేశ్, మహేశ్, భాస్కర్, రవి, శేఖర్, ఈశ్వర్, రామకృష్ణ, రాములు, నర్సింహ, జంగయ్య, యాదయ్య, శ్రీకాంత్, వేణు, కృష్ణ, మహిళలు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ఎంపీడీవో నరేందర్‌రెడ్డి

యాచారం, ఆగస్టు 27: విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో నరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గురుకుల బాలుర వసతి గృహాన్ని (శంషాబాద్) మంగళవారం ఆయన సందర్శించారు. గురుకుల పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లు, మూత్రశాలలను పరిశీలించారు. నిత్యం వాటిని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. వసతి గృహంలోని నీటి సంపును పరిశీలించి తరుచూ శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వసతి గృహంలోని వంట గదిని సైతం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. నాసిరకం భోజనం అందిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలి

ఇబ్రహీంపట్నం ఏపీడీ సక్రియానాయక్

ఇబ్రహీంపట్నంరూరల్, ఆగస్టు 27 : గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిహామీ కూలీలకు సక్రమంగా పనులు కల్పించాలని ఇబ్రహీంపట్నం ఏపీడీ సక్రినాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముకునూరు గ్రామంలో ఆయన ఉపాధిహామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. 100రోజులు పనిపూర్తిచేసుకున్న కూలీలకు ప్రత్యేక శిక్షణ నిర్వహించి ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పని ప్రదేశంలో కూలీలకు అందుతున్న సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ముకునూరు పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, ఉపాధిహామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

హత్యకేసులో నిందితుడికి యావజ్జీవం

మరో ఆరుగురికి మూడేళ్ల జైలు శిక్ష

చేవెళ్ల రూరల్, ఆగస్టు 27 : వ్యక్తి హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ శిక్ష, జరిమానా, సహకరించిన మరో ఆరుగురికి మూడు సంవత్సరాల చొప్పున జైలు శిక్ష విధిస్తూ రంగారెడ్డి 10వ అడిషనల్ కోర్టు తీర్పు వెలువరించింది. మోకిల ఎస్‌హెచ్‌వో వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. 2013 అక్టోబర్ 10వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో శంకర్‌పల్లి మండలం మహారాజ్‌పేట్ గ్రామ పరిధి కాకర్లగుట్ట తండాకు చెందిన పాత్లోత్ గోపాల్.. అదే తండాలో ఉండే తన కూతురు, అల్లుడు గొడపడుతుండడంతో సముదాయించేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో అల్లుడి కుటుంబ సభ్యులు వర్తియా కాల్యా, అతడి కుటుంబ సభ్యులు పత్లావత్ హున్యా, పత్లావత్ శ్రీను, పత్లావత్ పుణ్య, పత్లావత్ వస్యా, వర్త్య లలిత, వర్త్య పెంటమ్మ కర్రలతో దాడి చేశారు. దీంతో పాత్లోత్ గోపాల్‌కు తీవ్ర గాయాలు కావడంతో చేవెళ్లలోని ప్రభుత్వ దవాఖానకు తరలించగా.. వైద్యుడు పరిశీలించి అప్పటికే మరణించాడని నిర్ధారించారు. మోకిలా పోలీసులు ఏడుగురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆధారాలు కోర్టుకు సమర్పించడంతో విచారణ చేపట్టిన రంగారెడ్డి పదో కోర్టు అడిషనల్ జడ్జి జయలక్ష్మి మంగళవారం తీర్పు వెల్లడించారు. ఏ1గా ఉన్న వర్తియా కాల్యాకు యావజ్జీవ శిక్ష, రూ.5వేలు జరిమానా, ఆరుగురికి మూడేండ్ల జైలు శిక్ష విధించినట్లు సీఐ తెలిపారు.

ఉరేసుకొని వ్యక్తి మృతి

నర్సింహ (ఫైల్)

కడ్తాల్, ఆగస్టు 27: భార్యాభర్తలు గొడవపడిన విషయంలో భర్త ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన కడ్తాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. దీనికి సంబంధించి సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ జిల్లా చౌడపూర్ గ్రామానికి చెందిన కె. నర్సింహ (40) అతడి భార్య సుమిత్ర, ఇద్దరు పిల్లలతో కలిసి, కడ్తాల్ గ్రామానికి వలస వచ్చి కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ నెల 26న దంపతులిద్దరూ మండల కేంద్రంలోని కోశిక వెంకటేశ్‌కి చెందిన పశువుల షెడ్‌లో కూలీ పనులకు వెళ్లారు. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో కుటుంబ సమస్యలపై భార్యాభర్తలిద్దరూ గొడవ పడ్డారు. దీంతో సుమిత్ర అక్కడి నుంచి భర్తకి చెప్పకుండా వెళ్లిపోయింది. క్షణికావేశానికి గురైన నర్సింహ సోమవారం సాయంత్రం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు, రైతులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో, ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి బావమరిది నల్లపోతుల నర్సింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

సమాజసేవలో భాగస్వాములు కావాలి

కడ్తాల్, ఆగస్టు 27: విశ్రాంత ఉద్యోగులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని, అంకితభావంతో పని చేసే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని నాయకులు అన్నారు. మండల కేంద్రానికి చెందిన తొలి ఉపాధ్యాయుడు గూడూరు రవీందర్‌రెడ్డి హెచ్ఎంగా విధులు నిర్వహిస్తూ ఇటీవల పదవీ విరమణ పొందారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో స్థానిక నాయకులు పదవీ విరమణ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి–అరుణ దంపతులను నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, ఏఎస్ఐ కృష్ణారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు చందోజీ, మండలాధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు జంగారెడ్డి, ఆంజనేయులు, రాజేందర్‌రెడ్డి, నర్సింహ, యాదిగిరిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కేశవులుగౌడ్, పాండూయాదవ్, రమేశ్‌గౌడ్, జహంగీర్ అలీ, లక్ష్మయ్య, సత్యంయాదవ్, మల్లేశ్‌గౌడ్, రాములు, రాజు, ఇర్షాద్, జహంగీర్ బాబా, రాజు, చంద్రశేఖర్, మహేందర్‌గౌడ్, బుచ్చయ్య, పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం

కడ్తాల్, ఆగస్టు 27: మండలంలో కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వెంకటేశ్‌గుప్తా, లక్ష్మీనర్సింహారెడ్డి మంగళవారం స్థానిక నాయకులతో కలిసి రాములు మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ తరుపున వెంకటేశ్‌గుప్తా రూ.5 వేలు, మాజీ సర్పంచ్ రూ.5 వేలు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొందుతున్న కాలె శివశంకర్‌ని పరామర్శించి రూ.3 వేలు అందజేశారు. వారి వెంట నాయకులు నర్సింహ, శ్రీకాంత్, వెంకటేశ్, సురేశ్, దాసు, శ్రీను, శ్రీశైలం, కరుణాకార్, సాయి, వేణు, జంగయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

కడ్తాల్, ఆగస్టు 27: మండల కేంద్రంలోని సాయి మందిరంలో నేటి నుంచి లలితా పరమేశ్వరీ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు జరుగనున్నాయి. స్త్రీశక్తి లలితాంబిక భక్త బృందం, సాయి మందిర దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరిగే, విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు జ్ఞాన ప్రసూనశర్మ, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు జంగారెడ్డి, రవిచారి, రాజాచారి పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

చేవెళ్ల రూరల్, ఆగస్టు 27 : ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్ అన్నారు. శంకర్‌పల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాల్లో సోమవారం రెండో రోజు తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూలై నెలలో బదిలీ అయిన, ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయుల గత నెల జీతాలు వారి ఖాతాల్లో జమ చేయలేదని, పెండింగ్ డీఏలు, జీతాలను వెంటనే చెల్లించాలని కోరారు. కేజీబీవీ టీచర్, ఎస్ఎస్ఏ ఉద్యోగులు, సిబ్బందికి కనీస వేతనం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంగయ్య, శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, జిల్లా బాధ్యుడు శ్రీకాంత్, మోకిలా, శంకర్‌పల్లి, మహాలింగపురం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.